www.republichindustan.in
RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక




సంపుటి: 2 సంచిక: 92 | ఆదివారం 02 ఆగష్టు 2026 | ఆదిలాబాద్ | హైదరాబాద్ | ఎడిటర్ : రాటోడ్ రాజు | పేజీలు : 4 | వెల: రూ.2.00

## ఎయిర్ పోర్టులో వీడియో వాల్ ను పరిశీలించిన ప్రధాని మోడీ

**భోగాపురం 01:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవనంలో ఏర్పాటు చేసిన అతిపెద్ద వీడియో వాల్ ను ప్రధాని మోదీ పరిశీలించారు. వీడియో వాల్లో ప్రదర్శించిన వివిధ పుణ్యక్షేత్రాలు, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాంధ్ర చారిత్రాక అంశాలను ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. విమానాశ్రయ ప్రాంగణంలోని వివిధ కళాకృతులను ప్రధాని ఆసక్తిగా పరిశీలించారు. టెర్మినల్ ప్రాంగణంలో ప్రధాని మోదీతో గవర్నర్, సీఎం, డెప్యూటీ సీఎం,


2వ పేజీలో...

## యాంటి పేపర్ లీక్ బిల్లుకురాష్ట్రపతి ఆమోదం

**న్యూఢిల్లీ, 01:** యాంటి పేపర్ లీక్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదందేశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలు, ప్రవేశ పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకులు, మాస్ కాపీయింగ్, ఇతర అక్రమాలను అరికట్టే లక్ష్యంతో రూపొందించిన యాంటి పేపర్ లీక్ బిల్లు 2026కు రాష్ట్రపతి ఆమోదం లభించింది. దీంతో ఈ బిల్లు చట్ట రూపం దాల్చింది. కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ చట్టం ప్రకారం ప్రశ్నాపత్రాల లీకులు, పరీక్షల్లో మోసాలు, అక్రమాలకు పాల్పడిన వారికి జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు కూడా విధించనున్నారు.


2వ పేజీలో...



## రంగనాథ్‌ను వీలైనంత త్వరగా బదిలీ చేయాలి హైకోర్టు

**హైదరాబాద్ 01:** తెలంగాణ హైడ్రా శాంతాశ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ కేసులో హైకోర్టు తీర్పు వెలువరించింది. వివాదాస్పద ఆస్తిలోకి యంత్రాలు, సిబ్బందితో వెళ్లడం చట్టవిరుద్ధమన్న హైకోర్టు.. రంగనాథ్‌ను వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎస్‌కు సూచించింది. ఇందుకు టాటా మోహన్‌రావు కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వులను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఉదహరించింది. చట్ట పాలన మాత్రమే కొనసాగాలని, వ్యక్తుల పాలన కాదని పేర్కొంది. వ్యక్తి ఆధిపత్యం పెరిగిందనేందుకు ఇదొక ఉదాహరణ అని అభిప్రాయపడింది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ 01:** గౌరవెల్లి ప్రాజెక్టుతో పాటు పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులకు గతంలో మంజూరైన పర్యావరణ అనుమతులను కొనసాగిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం తో సంప్రదింపులు జరుపుతూ, అభిషేక్ సింఘ్వి లాంటి మంచి న్యాయవాదులను నియమించి సుప్రీంకోర్టు లో న్యాయపరంగా సమర్థవంతంగా పోరాడిన ఫలితంగానే ఈ తీర్పు వచ్చిందన్నారు. గౌరవెల్లి, పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు ఈ తీర్పు కొత్త ఊపునిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తాగునీటి అవసరాలు కూడా తీరనున్నాయని, రైతులకు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇవి ఎంతో దోహదపడతాయని మంత్రి తెలిపారు. తెలంగాణ హక్కులను పరిరక్షించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చొరవ, ప్రభుత్వం చేసిన న్యాయపోరాటం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు



2వ పేజీలో...

## ఉత్తరాంధ్ర

# అభివృద్ధి కి ఇకపై రన్ వే

**భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్రకు కొత్త దశ**
**ఎయిర్ పోర్టుకు నాడు కొబ్బరి కాయ కొట్టాం... నేడు గుమ్మడి కాయ కట్టాం**
**మోదీ నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం**
**ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ అభివృద్ధి చేస్తాం... 8 ప్రాధాన్యత ప్రాజెక్టులను పూర్తి చేస్తాం**
**వంశధార-గోదావరి నదులను అనుసంధానిస్తాం**
**అభివృద్ధిని అడ్డుకున్న పార్టీ అడ్రస్ లేకుండా పోయింది**
**మోదీ లాంటి నాయకుడు దేశానికి లభించడం అదృష్టం**
**2047 వికసిత్ భారత్ మోదీతోనే సాధ్యం**
**భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు**
**అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిన ప్రధాని మోదీ**
**రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు రాత్రి- పగలు కష్టపడుతున్నారన్న ప్రధాని మోదీ**

**విజయనగరం, ఆగస్టు 1:** పవిత్రమైన ఉత్తరాంధ్ర గడ్డపై అడుగుపెట్టడం తనకు ఎంతో గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సహా సుమారు రూ.18 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో, తెలుగులో అందరికీ నమస్కారం అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు అర్పించారు. నేటి రోజు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో, ముఖ్యంగా స్వర్ణాంధ్ర విజన్‌లో ఒక కీలకమైన రోజని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంప్రదాయ నృత్యమైన 'థింసా' ప్రదర్శన తనను మధురానుభూతికి లోనుచేసిందని ప్రధాని తెలిపారు. ఒకేసారి 13 వేల మంది గిరిజన మహిళలు ఈ నృత్యం చేయడం ఒక అద్భుతమని, ఇది ప్రపంచ రికార్డు సృష్టించిందని కొనియాడారు. ఈ నృత్యంలో మన తరతరాల వారసత్వం స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి

## త్వరలో సీఎం రేవంత్ రెడ్డి యూఎస్, కెనడా పర్యటన



**హైదరాబాద్ 01:** సీఎం రేవంత్ రెడ్డి ఈ నెలలో అమెరికా (యూఎస్), కెనడా దేశాల్లో పర్యటించనున్నారని సమాచారం. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సుమారు 10-15 రోజుల పాటు ఈ పర్యటన చేపట్టనున్నారని తెలిసింది. ఆయన వివిధ రంగాలకు చెందిన అంతర్జాతీయ బహుళ జాతి సంస్థల ప్రతినిధులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, సీఈఓలతో సమావేశమై రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక అవకాశాలు, ప్రభుత్వ విధానాలను వివరించి పెట్టుబడులు పెట్టాలని కోరనున్నారు.

## ఈ 20 పెట్రోల్పై కేజ్రీవాల్ యుద్ధం

**అధ్యయనం లేదు.. స్పష్టత లేదు' అంటూ తీవ్ర విమర్శలు**

**ఇలాంటి నిర్ణయాల వల్ల ప్రజలు నష్టపోతారన్న కేజీవాల్**
**వాహనాల మైలేజ్ గణనీయంగా పడిపోతుందని ఆందోళన**
**ఈ20 విధానం ఏమాత్రం శ్రేయస్కరం కాదని వ్యాఖ్య**



**న్యూఢీల్లీ01:** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా వేగంగా అమలు చేస్తున్న ఈ 20 (20 శాతం ఇథనాల్ కలిపిన) పెట్రోల్ విధానంపై అమ్ అద్మీ పార్టీ అధినేత అరవింద్ ఇద్రీవాల్ తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. సరైన అధ్యయనాలు, స్పష్టమైన ప్రణాళికలు లేకుండానే ఈ విధానాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖల మధ్యే ఈ విషయంపై ఎలాంటి సమన్వయం, స్పష్టత లేవని ఆయన ఎద్దేవా చేశారు.

## 7,437 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు



2వ పేజీలో...

**హైదరాబాద్, ఆగస్టు 1:** తెలంగాణ రాష్ట్రంలో వివిధ పోలీసు పోస్టుల నియామకానికి సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తుల షెడ్యూల్‌ను ప్రభుత్వం ఖరారు చేసింది. నిరుద్యోగ అభ్యర్థుల నుంచి ఆగస్టు 19 నుండి సెప్టెంబర్ 9వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు స్పష్టం చేసింది. అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థులకు సూచించిందితెలంగాణలో మొత్తం 7,437 పోలీస్ పోస్టుల భర్తీ ప్రక్రియను చేపడుతూ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి (టూఒఖఖీః) బుధవారం నోటిఫికేషన్లను విడుదల చేయడం తెలిసిందే. ఇందులో భాగంగా పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్), అగ్నిమాపక, జైళ్ల

## డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమానికి విశేష స్పందన

**ప్రజల సమస్యల పరిష్కారానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణ చర్యలు**


2వ పేజీలో...

**హుస్నాబాద్ 01:** హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు

## ధరణి అక్రమాలపై ఉక్కుపాదం



అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ పేదల భూములు కాజేసిన వారిని వదిలిపెట్టంనిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదు. భూముల ధరల సవరణతో స్టాంప్స్ ఽ రిజిస్ట్రేషన్ల


2వ పేజీలో...

## ముంపు ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- గోదావరి తీర ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం
- పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి
- మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ములుగు 01:** వరద ముప్పుపై ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, గోదావరి తీర ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేస్తున్నామని, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంగపేటలో గోదావరి వరద ప్రవాహాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం వరద ముంపు ప్రాంతాల బాధితులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మంగపేట గోదావరి కరకట్ట నిర్మాణ పనుల పురోగతిని

## కరీంనగర్ లో గల్లీగల్లీని అభివృద్ధి చేస్తా...

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి**

**కరీంనగర్ 01:** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని గల్లీగల్లీని అభివృద్ధి చేస్తానని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు తన పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తానని స్పష్టం చేశారు. కరీంనగర్ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, పరామర్శలతో బిజీబిజీగా గడిపారు. ఉదయం 9 గంటలకు తన నివాసం వద్దకు వచ్చిన సందర్శకులను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్న బండి సంజయ్ ఆ తరువాత 10.30 గంటలకు స్థానిక కార్పొరేటర్లు, బీజేపీ నాయకులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత 48వ డివిజన్ లోని విద్యానగర్ కురుమవాడలో కోటి


2వ పేజీలో...

R. HINDUSTAN
రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు 2026 ఘనంగా ప్రారంభం

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగస్టు 01:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు 2026 సందర్భంగా "జీవితానికి స్థిరమైన ప్రారంభం కోసం తల్లిపాలు: పని చేస్తున్న వాటిని బలోపేతం చేద్దాం" అనే ఈ సంవత్సరపు ఇతివృత్తంతో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవగాహన పోస్టర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పుట్టిన మొదటి గంటలోపు తల్లిపాలు పట్టించడం, శిశువుకు మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, అనంతరం వయస్సుకు తగిన పరిపూరక ఆహారంతో పాటు రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం ద్వారా శిశువుల ఆరోగ్యం, ఎదుగుదల, రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, కుటుంబ సభ్యులు తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి శిశువుకు ఆరోగ్యకరమైన జీవితానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ ఆహారమని, తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తాయని పేర్కొన్నారు. పోషణ అభియాన్ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుండి 7 వరకు జిల్లాలోని అన్ని అంగన్ వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, గర్భిణీలు బాలింతల సమావేశాలు, ఇంటింటి సందర్శనలు, కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, పోషణ అభియాన్ బృందం, సిడిపిఓలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 125 మంది చిన్నారుల రక్షణ

## జిల్లా ఎస్పీస్నేహా మెహ్రా,



**వికారాబాద్ 01:** జిల్లా వ్యాప్తంగా అన్నీ శాఖల సమన్వయం తో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, భిక్షాటన, విద్యకు దూరమైన చిన్నారులను గుర్తించి రక్షించేందుకు జిల్లా పోలీసులు సంబంధిత శాఖలతో సమన్వయంగా విస్తృత చర్యలు చేపట్టినట్టు జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గత నెల మొదటి నుండి 31-07-2026 వరకు జిల్లాలో మొత్తం 125 మంది చిన్నారులను రక్షించినట్లు తెలిపారు. వీరిలో 116 మంది బాలురు, 9 మంది బాలికలు ఉన్నారు. రక్షించబడిన చిన్నారుల్లో 97 మంది బాల కార్మికులు, 26 మంది చదువు మానేసిన (డ్రాప్‌ఔట్) చిన్నారులు, ఒకరు భిక్షాటనలో ఉన్న చిన్నారి, ఒక బాల్య వివాహాన్ని అడ్డుకుని సంబంధిత చిన్నారిని రక్షించినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలకు చెందిన 41 మంది చిన్నారులను కూడా గుర్తించి రక్షించినట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ ముస్కాన్‌చీఎఎలో భాగంగా ఇప్పటి వరకు 54 కేసులు (ఈఎఖీలు) నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే రక్షించిన చిన్నారుల్లో 89 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించగా, 36 మందిని బాలల సంరక్షణ గృహాలకు తరలించినట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, మాట్లాడుతూ, బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, చిన్నారుల అక్రమ రవాణా, భిక్షాటన, పిల్లలను చదువుకు దూరం చేసే చర్యలపై జిల్లా పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు. చిన్నారుల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాల కార్మికులు లేదా ప్రమాదంలో ఉన్న చిన్నారులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్?100, చైల్డ్ హెల్ప్‌లైన్1098కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్?చీఎఎను మరింత సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రతి చిన్నారి సురక్షితమైన, విద్యతో కూడిన భవిష్యత్తు పొందేలా అన్ని శాఖలతో కలిసి కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు

# ఆశ్రమ ఉపాధ్యాయులే గిరిజన విద్యకు వెన్నెముక

## శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు చేయాలి

## ఐటీడీఏ పీఓ మంద మకరందు



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగస్టు 01:** గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఐటీడీఏ పీఓ మంద మకరందు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ బాలికల క్రీడా పాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు చెందిన ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహించిన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు.

ఉపాధ్యాయులు కాలానుగుణంగా తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ఆధునిక బోధనా విధానాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. శిక్షణలో పొందిన విజ్ఞానాన్ని ఆచరణలో పెట్టి విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచాలని అన్నారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికితీసేలా బోధన సాగించాలని సూచించారు. విద్యార్థుల్లో పఠనం, రచన, గణిత నైపుణ్యాలతో పాటు విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార సామర్థ్యం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందేలా బోధనా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. విద్యార్థి కేంద్రిత బోధనతో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని, గిరిజన సంక్షేమ శాఖ అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలను ప్రతి ఉపాధ్యాయుడు విజయవంతం చేయాలని కోరారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులకు సబ్జెక్టు పరిజ్ఞానంతో పాటు సమర్థవంతమైన బోధనా నైపుణ్యాలు, విద్యార్థుల అభ్యాస స్థాయిని అంచనా వేసే విధానాలు, నూతన విద్యా పద్ధతులపై సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు జాదవ్ అంబాజీ, ఉప విద్యాధికారి గోడం చందన్, ఏపీఎంఓలు పూర్క ఉద్ధవ్, లక్సయ్య, జీసీడీఓ కొట్నాక శకుంతల, జిల్లా క్రీడల అధికారి మాడావి శేఖు, కోర్సు డైరెక్టర్ కోడెం రవీందర్, ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లు, శిక్షణ సమన్వయకర్తలు, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు చెందిన ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 01:** ప్రజలతో మమేకమై సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారిగా పని చేస్తూ పదవీ విరమణ పొందుతున్న దొంతవేని వెంకటేశ్వర్ రావు దంపతులను జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, ఆసిఫాబాద్ జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా అధికారులతో కలిసి శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొంతవేని వెంకటేశ్వర్ రావు విధులలో నిబద్ధతతో పని చేసి సేవలు అందించారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి విధులలో చేరిన రోజునే పదవీ విరమణ రోజు కూడా నిర్ణయించడం జరుగుతుందని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని, పదవీ విరమణ పొందిన అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఇంచార్జి జిల్లా పంచాయతీ అధికారిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రిని మర్యాదపూర్వకముగాకలిసి మొక్క అందజేసిన

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 01:** భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి చేరుతున్న నీటిమట్టం, ప్రాజెక్టు సామర్థ్యం అంశాలను పరిశీలించేందుకు శనివారం రాష్ట్ర నీటిపారుదల, ఆహార - పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, అధికారులతో కలిసి రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకముగా కలిసి మొక్కను అందజేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యే లక్ష్యం
# ప్యానెల్ తనిఖీలు మార్గదర్శకంగా చేపట్టాలి



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగస్టు 01:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ప్యానెల్ ఇన్‌స్పెక్షన్లను సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు ప్యానెల్ సభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్యానెల్ తనిఖీలు కేవలం పరిశీలనకే పరిమితం కాకుండా ప్రతి పాఠశాలలో విద్యా నాణ్యతను పెంపొందించే మార్గదర్శక ప్రక్రియగా ఉండాలని సూచించారు. విద్యార్థుల అభ్యాసన స్థాయి, తరగతి గది బోధన, ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళికలు, నోటుబుక్స్, మూల్యాంకన విధానం, హాజరు, పరిశుభ్రత, గ్రంథాలయ వినియోగం, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, ప్రయోగశాలలు, క్రీడలు, మౌలిక వసతులను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, సబ్జెక్టు ఉపాధ్యాయులు భావనాత్మక అవగాహన పెంచే సృజనాత్మక బోధన పద్ధతులను అమలు చేయాలని సూచించారు. తనిఖీల్లో గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దుతూ పాఠశాలల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి జిల్లాను విద్యారంగంలో ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల విశ్వాసం పెరిగేలా నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలతో కూడిన బోధన అందించాలని సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు ప్యానెల్ సభ్యులు పాల్గొన్నారు.

# పిల్లల సంక్షేమమే గ్రామాభివృద్ధికి పునాది

## చోర్‌పల్లి సర్పంచ్ అనసూయ



**సిర్పూర్(యు),లింగాపూర్ ఆగస్టు 01:** విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం గ్రామపంచాయతీ బాధ్యతని, పిల్లల సంక్షేమమే గ్రామాభివృద్ధికి పునాదని చోర్‌పల్లి గ్రామ సర్పంచ్ మార్సుకోలా అనసూయ అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పాఠశాలలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని, మరుగుదొడ్లను మరమ్మతు చేసి పరిశుభ్రంగా నిర్వహిస్తామని తెలిపారు. మధ్యాహ్న భోజనం (ఎండీఎం) నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు క్రీడా సామగ్రి, గ్రంథాలయ పుస్తకాలు, అవసరమైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ కృషి చేస్తుందన్నారు. పిల్లల సూచనలను గ్రామాభివృద్ధి ప్రణాళికలో భాగంగా పరిగణనలోకి తీసుకొని వారి అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ ఆత్రం నీలకంఠరావు, గ్రామ కార్యదర్శి వీరబాబు, ఉపాధ్యాయులు రామకృష్ణ, స్వప్న, అంగన్‌వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## మహగావ్ సర్పంచ్ సేడ్మకి జానేరావ్



**సిర్పూర్(యు),ఆగస్టు 01:** మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించవచ్చని మహగావ్ గ్రామ సర్పంచ్ సేడ్మకి జానేరావ్ అన్నారు. మొక్కల పెంపకం వల్ల పర్యావరణం స్వచ్ఛంగా ఉండటంతో పాటు కాలుష్యం తగ్గి ఉష్ణోగ్రతలు నియంత్రణలో ఉంటాయని పేర్కొన్నారు. వర్షపాతం సమతుల్యంగా కురవడానికి, నేల కోతను నివారించడానికి చెట్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పక్షులు, జంతువులకు ఆవాసం కల్పించడంతో పాటు పండ్లు, పూలు వంటి ప్రకృతి సంపదను అందిస్తాయని తెలిపారు. భూగర్భ జలాల సంరక్షణకు తోడ్పడటమే కాకుండా, నీడను అందించి ప్రజల ఆరోగ్య పరిరక్షణలోనూ మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈరోజు ఒక మొక్క నాటితే రేపటి తరాలకు మంచి భవిష్యత్తును అందించినట్లే. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని పేర్కొన్నారు.

# నకిలీ డిగ్రీ మెమోతో ప్రభుత్వ ఉద్యోగం పొందిన వ్యక్తి అరెస్ట్



**కొత్తపల్లి ఆగస్టు 01:** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీసులు నకిలీ డిగ్రీ మెమోను ఉపయోగించి ప్రభుత్వ ఉద్యోగం పొందిన వ్యక్తిని అరెస్ట్ చేశారు. నిందితుడు జగిత్యాల జిల్లా కొడిమ్యాల్ మండలం తిప్పయ్యపల్లి గ్రామానికి చెందిన నలిగేటి తిరుపతిగా పోలీసులు గుర్తించారు. పోలీసుల విచారణలో, డిగ్రీ పూర్తి చేయకపోయినా తన భార్య డిగ్రీ మెమో ఆధారంగా పేరు, తండ్రి పేరు, రోల్ నంబర్ తదితర వివరాలు మార్చి నకిలీ డిగ్రీ మెమో తయారు చేసినట్లు నిందితుడు అంగీకరించినట్లు తెలిపారు. అనంతరం వీఆర్ఏ/వీఆర్వో వ్యవస్థ రద్దు తర్వాత విద్యార్హతల ఆధారంగా ఉద్యోగాల కేటాయింపులో ఆ నకిలీ ధ్రువపత్రాన్ని సమర్పించి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం పొందినట్లు వెల్లడైంది. నిందితుడి వద్ద నుంచి నకిలీ డిగ్రీ మెమోతో పాటు, అతని భార్య అసలు డిగ్రీ మెమో జిరాక్స్ ప్రతులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసుపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని, నకిలీ విద్యార్హత ధ్రువపత్రాలతో ప్రభుత్వ ఉద్యోగాలు పొందే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తపల్లి ఇన్‌స్పెక్టర్ బి. కోటేశ్వర్ హెచ్చరించారు.

# జైపూర్ ఇంచార్జి ఎంపిడిఓగా శ్రీపతి బాపూరావు బాధ్యతల స్వీకరణ

### పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఆత్మీయ స్వాగతం - శాలువాతో సన్మానం.

**,మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు01:** జైపూర్ మండలానికి కొత్త ఇంచార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపూరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. వెళ్లిపోతున్న ఎంపిడిఓ జి. సత్యనారాయణ నుండి ఆయన బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన వెంటనే జైపూర్ మండల పంచాయతీ కార్యదర్శులు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూలమొక్కను అందజేసి, శాలువాతో సత్కరించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. మండల అభివృద్ధిలో కొత్త అధికారికి పూర్తి సహకారం అందిస్తామని సిబ్బంది హామీ ఇచ్చారు.కొత్త బాధ్యతలు చేపట్టిన శ్రీపతి బాపూరావు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు.ఈ ఆత్మీయ స్వాగత



కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శులు – ఎ. సత్యనారాయణ, టి. శ్రీనివాస్, పి. సురేష్, బి. శ్రావణ్ కుమార్, ఎస్. రాకేష్, బి. వెంకటేష్, ఎం. భాస్కర్, బి. ఉదయ్ కుమార్, బి. సురేందర్, ఎ. రమాదేవి, డి. తిరుమల, ఎస్. సుప్రియ.కార్యాలయ సిబ్బంది – శ్రీమతి ఇంద్రావతి, సీనియర్ సహాయకురాలు, ఐ. తిరుపతి, జూనియర్ సహాయకుడు, మధుసూదన్, టైపిస్టు, కంప్యూటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ఆత్మస్థైర్యంతో పోరాడాలి

### సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు
### హెచ్ఎంఎస్ అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్

**మంచిర్యాల,ఆగస్టు 01:** రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నా ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యలకు పాల్పడకుండా, తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని హెచ్ఎంఎస్ ఆటో యూనియన్ రాష్ట్ర నాయకుడు నరెడ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా శనివారం మంచిర్యాల పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రాంతంలో హెచ్ఎంఎస్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ విధానాల కారణంగా ఆటో డ్రైవర్లు ఉపాధి, ఆదాయం కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యల నుంచి పారిపోవడం కాకుండా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని సూచించారు. ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, 50 ఏళ్లు దాటిన ఆటో డ్రైవర్లకు నెలకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు.



రూ.1000 కోట్ల నిధులతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డీలేని రుణాలు అందించాలని, వాహనాల ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ ఫీజులను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం ప్రభావంతో గిరాకీ కోల్పోయిన ఆటో డ్రైవర్లకు నెలకు రూ.15 వేల జీవనభృతి, కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు కల్పించాలని, ఆటో వెల్ఫేర్ బోర్డు, ఆటో నగర్‌లు, ఇంటి స్థలాల హామీలను అమలు చేయాలని కోరారు. డిమాండ్లు నెరవేర్చకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఆటో యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షఫీ, జిల్లా ప్రధాన కార్యదర్శి తగరం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కల్వాల అంజయ్యతో పాటు యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి కొత్త బస్టాండ్‌లో కుంగిన నేల
# స్పందించిన ఎమ్మెల్యే శ్రీ గడ్డం వినోద్ వెంకటస్వామి

**,మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 01:** బెల్లంపల్లి శాసనసభ్యులు, గడ్డం వినోద్ వెంకటస్వామి బెల్లంపల్లి కొత్త బస్టాండ్‌లో నేల కుంగిపోయి పెద్ద గుంత ఏర్పడిన విషయం తెలుసుకున్న వెంటనే బస్టాండ్‌కు చేరుకొని అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ప్రయాణికుల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా బస్టాండ్‌లోని పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి వెంటనే జీఎం సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం బస్టాండ్ లోపలికి బస్సులను అనుమతించకుండా, బయట ఉన్న రెడ్డి బస్టాండ్ వద్ద నుంచే ప్రయాణికులు బస్సులు ఎక్కే విధంగా తక్షణ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా బస్టాండ్ పరిసర మొత్తాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి నేల కుంగిన ప్రాంతంతో పాటు ఇతర ప్రాంతాలను కూడా సాంకేతికంగా తనిఖీ చేసి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని



సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ బాబు, వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ నివారణ బిల్లుపై సెలెక్ట్ కమిటీ సమావేశం

**కరీంనగర్ 01:** తెలంగాణ స్టేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (నివారణ) బిల్లు2026పై ఏర్పాటైన సెలెక్ట్ కమిటీ సమావేశం శనివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పలువురు ఎమ్మెల్యేలతో పాటు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిల్లులోని ప్రధాన నిబంధనలు, అమలు విధానం, వివిధ వర్గాల నుంచి వచ్చిన సూచనలపై కమిటీ సభ్యులు చర్చించారు. ఈ బిల్లును ఈ ఏడాది మార్చిలో తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.ద్వేషపూరిత ప్రసంగాలు, కులం, మతం, జాతి, భాష, ప్రాంతం లేదా ఇతర గుర్తింపుల ఆధారంగా వ్యక్తులు, వర్గాలపై విద్వేషాన్ని రెచ్చగొట్టే చర్యలను అరికట్టడమే ఈ బిల్లు ప్రధాన లక్ష్యం. మతం, కులం, జాతి, భాష లేదా ఇతర గుర్తింపుల ఆధారంగా విద్వేషాన్ని ప్రేరేపించే ప్రసంగాలు, సోషల్ మీడియా పోస్టులు, వీడియోలు, ప్రచార సామగ్రి, బహిరంగ సభల్లో చేసే ద్వేషపూరిత వ్యాఖ్యలను ఈ చట్టం కింద నేరంగా పరిగణించనున్నట్లు బిల్లులో ప్రతిపాదించారు.బిల్లులోని ప్రతిపాదనల ప్రకారం, మొదటిసారి నేరానికి కనీసం ఒక సంవత్సరం నుంచి గరిష్ఠంగా ఏడు



సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు రూ.50 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అదే నేరాన్ని పునరావృతం చేస్తే రెండు నుంచి పది సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు అధిక మొత్తంలో జరిమానా విధించాలని ప్రతిపాదించారు.అంతేకాకుండా, ద్వేషపూరిత నేరాల వల్ల నష్టపోయిన బాధితులకు తగిన నష్టపరిహారం అందించే విధానాన్ని కూడా బిల్లులో పొందుపరిచారు. బిల్లును మరింత సమగ్రంగా రూపొందించేందుకు వచ్చిన సూచనలు, అభిప్రాయాలను పరిశీలించిన అనంతరం సెలెక్ట్ కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది.

# వనపర్తి శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం

### అనుమతి లేని సభలు, ర్యాలీలపై కఠిన చర్యలు
### జిల్లా ఎస్పీ:సునిత రెడ్డి,

**వనపర్తి.01:** ఆగస్టు 1 నుంచి 31 వరకు జిల్లాలో "30 పోలీస్ యాక్ట్-1861" అమలు. ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, ధర్నాలు, భారీ సమావేశాలకు అనుమతి లేదు. ప్రజల సహకారంతోనే ప్రశాంత వాతావరణం సాధ్యం నిబంధనలు తప్పనిసరి. శాంతియుత వనపర్తి నిర్మాణానికి పోలీసు శాఖతో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టంగా కొనసాగించడం, ప్రజల సాధారణ జీవనానికి ఎలాంటి అంతరాయం కలగకుండా చూడడం, అవాంఛనీయ సంఘటనలను ముందస్తుగా నివారించడం లక్ష్యంగా ఆగస్టు 1 నుంచి ఆగస్టు 31 వరకు "30 పోలీస్ యాక్ట్-1861" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.జిల్లా పరిధిలో ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశమున్న ఎలాంటి కార్యక్రమమైనా సంబంధిత పోలీసు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, నిరసన కార్యక్రమాలు, భారీ స్థాయి సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను పోలీసులు ఏమాత్రం ఉపేక్షించబోరని, "30 పోలీస్ యాక్ట్" నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజల



భద్రత, ప్రశాంతత మరియు సామాజిక శాంతిని పరిరక్షించడమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఏ సంస్థ, సంఘం లేదా వ్యక్తి బహిరంగ కార్యక్రమాలు నిర్వహించదలచినట్లయితే సంబంధిత పోలీసు అధికారులను ముందుగానే సంప్రదించి అనుమతి పొందాలని సూచించారు. చట్టాలను గౌరవించడం ప్రతి పౌరుని బాధ్యత అని, ప్రజల సహకారంతోనే జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని మరింత బలోపేతం చేయగలమని ఎస్పీ తెలిపారు.ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# గురుకుల పాఠశాలలో ఉచితంగా బోరు, వేయించి, మోటారు వేసి నీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే అమిలినేని

### ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులు







అనంతపురం జిల్లా తిమ్మాపురం అంబెద్కర్ గురుకుల పాఠశాలలో బోరులో నీళ్లు నిలిచిపోవడంతో 700 మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని మీడియాలో వచ్చిన విషయం తెలిసి హుటాహుటిన నాయకులను, సిబ్బందిని పంపి తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా అందించేలా చర్యలు చేపట్టి అదే రోజున జియాలాజిస్ట్ ను పంపి రెండు పాయింట్లు పెట్టించగా మొదటి దాంట్లో నీళ్లు పడకపోవడంతో రెండవది వేయగా పుష్కళంగా నీళ్లు పడ్డాయి, అంతే కాకుండా శ్రీరామిరెడ్డి నీళ్లు కూడా సక్రమంగా అందేలా చేయడంతో నేడు నీటి సమస్య తీరింది, ఇప్పటికే బోరులోకి మోటారు దించగా, పైపు లైన్ కోసం 150 పీవీసీ పైపులు కూడా రావడంతో వారం రోజుల్లోగా శాశ్వత నీటి సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు..శ్రీరామిరెడ్డి ద్వారా ట్యాంకులకు అందిన నీటిని నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా కుళాయి ఆన్ చేసి ప్రారంభించారు..దీంతో అంబెద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు ఎమ్మెల్యే అమిలినేని గారికి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు..

# నీటి చెరువులలో పశు గ్రాసాల పెంపకంకు
# ఉచిత పశు గ్రాసాల విత్తనాల సరఫరా...

### పశువైద్యాధికారి బాలకృష్ణ

**తుగ్గలి 01:** కరువు నివారణ చర్యలలో భాగంగా తుగ్గలి మండల పరిధిలోని గల ముక్కెళ్ల, రాంపల్లి,ఎద్దులదొడ్డి గ్రామంలోని పాడి రైతులు వేసిన జొన్న మరియు మొక్కజొన్న పశుగ్రాసల పొలాలను చూసి వారికి పశుగ్రాసాల అవశ్యకత గురించి డా.లక్ష్మన్న,సహాయ సంచాలకులు,పత్తికొండ వారు శుక్రవారం రోజున అవగాహన కల్పించారు. ఇందులో ముఖ్యంగా రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆదేశాల మేరకు, తుగ్గలి మండలంలోని నీటి చెరువులలో పశు గ్రాసాల పెంపకం గురించి వివరించి ఈ పథకం ద్వారా గ్రామాల లోని నీటి చెరువులలో పశు గ్రాసాలు పెంపకం చేయడానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు వంద శాతం ఉచితంగా జొన్న మరియు మొక్కజొన్న పశుగ్రాస విత్తనాలను పాడిరైతులకు సరఫరా చేయబడును. మండలంలోని పాడి రైతులు తమ గ్రామ పంచాయతీ లోని నీటి చెరువులలో కలిసి కట్టుగా పశు గ్రాసాలు పెంపకం చేయడానికి ముందుకు వస్తే తాము వంద శాతం ఉచితంగా జొన్న మరియు మొక్కజొన్న పశుగ్రాస విత్తనాలను పాడిరైతులకు సరఫరా చేస్తామని వారు తెలియజేశారు.పాడి రైతులకు తమ వ్యక్తిగత పొలాలలో వేసుకోవడానికి పశుగ్రాస విత్తనాలను 75% సబ్సిడీతో అందజేయుచున్నారని,అలాగే బహువర్షిక పశు గ్రాసాలు పెంచుకునుటకు ఉపాధి హామీ పథకం వారి ఆర్థిక సహకారంతో ఒక ఎకరాకు యాభై ఆరువేల రూపాయలు రెండు సంవత్సరాలకు గాను పాడి రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నారని వారు తెలియజేశారు.ఈ పశుగ్రాస పంటల సాగు ద్వారా తక్కువ నీటితో అధిక పశుగ్రాస ఉత్పత్తి సాధ్యమవుతుందని అలాగే పశువులకు పోషకాహార విలువలు గల మేత అందుబాటులో ఉండుట వలన పాల ఉత్పత్తి పెరుగుటకు దోహదపడునని,కరువు పరిస్థితుల్లో పాడి రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని వారు తెలియజేశారు.తుగ్గలి మండలంలోని పాడి రైతులు కరువు నివారణ పశు గ్రాసాల భద్రత కోసం నీటి చెరువులలో సామూహిక పశు గ్రాసాల పెంపకం,పశుగ్రాస విత్తనాలను 75% సబ్సిడీతో మరియు ఉపాధి హామీ పథకం హరిత గోపాలం పథకం ద్వారా తమ వ్యక్తిగత పొలాలలో పశు గ్రాసాలు పెంచుకోవాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో లో ముక్కెళ్ల,రాంపల్లి, ఎద్దులదొడ్డి గ్రామ పాడి రైతులు ముని స్వామి,శ్రీనివాసులు, రంగస్వామి,ఓబులేసు,బాలప్ప,శివ మరియు పశు వైద్య సహాయ సిబ్బంది శంకరయ్య,వంశి,షాహినా తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య వారంలోగా పరిష్కరిస్తాం..

ఎమ్మెల్యే అమిలినేని గ్రామంలో మౌళిక వసతులు కల్పనకు కృషి చేస్తాం అట్టహాసంగా పండుగ వాతావరణంలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యేకూటమి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ని ప్రజలకు ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని చేపట్టిన ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు రెండేళ్లలో నియోజకవర్గంలో 386.88 కోట్ల రూపాయలు పింఛన్ల రూపంలో అందించాం ప్రతి నెల 36,108 మందికి 16,05,41,000 రూపాయలు కూటమి ప్రభుత్వం ఇస్తోంది..రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బంది ఉన్నా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులు, వితంతువులకు 4000 రూపాయలకు పెంచి నాటి నుంచి నేటి వరకు అందించడం జరుగుతోందని, రెండేళ్లలో ఒక్క కళ్యాణదుర్గం నియోజకవర్గానికే ప్రతి నెల 36,108 మంది లబ్ధిదారులకు 386.88 కోట్ల రూపాయలు అందించామంటే అది మా నాయకుడు మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఘనత అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబురు పేర్కొన్నారు..

నేడు కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పింఛన్లు పంపిణీ, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొనగ తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు..ముందుగా గ్రామంలోని భక్త కనకదాసు, ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించిన ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి ఇబ్బందులు, ఇతర మౌళిక వసతులు



కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.గ్రామానికి వచ్చే రహదారి సైతం దెబ్బతిందని గ్రామస్థులు చెప్పగా తప్పకుండా రాబోయే రోజుల్లో రోడ్డు నిర్మిస్తామని తెలిపారు..ప్రతి నెల మన నియోజకవర్గ వ్యాప్తంగా 36,108 మంది లబ్ధిదారులకు పింఛన్లు 16,05,41,000 రూపాయలు అందిస్తున్నామని, ఇప్పటి వరకు రెండేళ్లలో 386.88 కోట్ల రూపాయలు అందించామని పేర్కొన్నారు..మన ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు దేశ, విదేశాలు తిరిగి మన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని, దాంతో పాటు సంక్షేమ పథకాలను అందిస్తూ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలుస్తోందని, ఈ రెండు ఏళ్లలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లితుంటే ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని, వర్షాలు లేక భూగర్భజలాలు తగ్గిపోవడం వలన తాగునీటి ఇబ్బందులు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.